నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

1

గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

వానాకాలం పంటల సాగుపై అవగాహన

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం వానాకాలం ముందస్తు సాగు ప్రణాళికపైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా కోట శివకృష్ణ మాట్లాడుతూ ఈ వానాకాలంలో రైతులు ముందస్తుగా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా లోతైన వేసవి దుక్కులు, విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, సమగ్ర పోషక, చీడ పీడల యాజమాన్యంపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బి శంకర్, శ్రీనివాసరావు, తిరుపతి పాల్గొన్నారు.

అడ్మిషన్ల దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ల దరఖాస్తుల గడువును మే 31వ తేది వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల కోసం టీఎస్‌మోడల్‌స్కూల్స్.కాంమ్ వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ ఇంగ్లీష్ మీడియంలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీలో ప్రతి గ్రూపులో 40 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పదో తరగతిలో పొందిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్యతో పాటు ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, ఒకేషనల్ విద్యా బోధన, డిజిటల్ పద్ధతిలో విద్యా బోధన, కంప్యూటర్ విద్య, బాలికలకు హాస్టల్ వసతి కలదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలోని పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఫసల్ బీమా..రైతుకు ధీమా..!

- ఈ ఏడాది నుంచే అమలుకు ప్రభుత్వం కసరత్తు
- ప్రీమియం మొత్తం చెల్లించే యోచనలో సర్కారు
- పంట నష్టపోతే అన్నదాతలకు దక్కనున్న పరిహారం
- ఉమ్మడి జిల్లాలో 5.70లక్షల మందికి ప్రయోజనం

పంటలకు బీమా సౌకర్యం మళ్లీ అందుబాటులోకి రానుంది. గత ఐదేండ్లుగా నిలిచిన ఫసల్ బీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా కసరత్తు చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది నుంచే ఈ బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని భావిస్తుండటంతో అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇది వరకు ఇన్సురెన్సు కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో పాటు రైతుల నుంచి కూడా ప్రీమియం చెల్లించగా.. ఈ సారి ప్రభుత్వమే రైతులకు సంబంధించిన ప్రీమియంను కూడా చెల్లించాలని నిర్ణయించడం రైతులకు మరింత ప్రయోజనం కలగనుంది. మరోపక్క పంటలు నష్టపోయిన సందర్భంలో రైతులకు పరిహారం వచ్చే అవకాశం ఉండటంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సర్కారు నిర్ణయంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5.70లక్షల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఈ ఏడాది నుంచి ఫసల్ బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ప్రతి ఏటా అతివృష్టి..అనావృష్టితో పాటు ప్రకృతి విపత్తుల కారణంగా పంటల నష్టపోయిన అన్నదాతలకు తాజా నిర్ణయం ఊరట కలిగించనుంది. గత ప్రభుత్వాలు ప్రతి ఏటా ఈ బీమా సౌకర్యాన్ని అమలు చేసేవి. ఈ బీమా సౌకర్యం కోసం ఇన్సురెన్సు కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 95శాతం వాటా చెల్లించగా.. రైతు నుంచి 5శాతం వాటాను ప్రీమియం రూపంలో తీసుకునేవారు. ఇలా ప్రతి ఏటా రైతులకు పంట రుణాలు అందించే సమయంలోనూ బ్యాంకులు నేరుగా ఈ ప్రీమియంను మినహాయించుకొని రుణాలు అందించేవి. రైతులు సైతం ఈ ప్రీమియం చెల్లించేందుకు ముందుకొచ్చేవారు. 2018 ఏడాది వరకు ఈ సౌకర్యం అమలైంది. దీంతో ఏదేని కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఆయా ఇన్సురెన్సు కంపెనీల నుంచి పరిహారం వచ్చేది. కానీ గత రాష్ట్ర ప్రభుత్వం 2019 నుంచి ఈ ఫసల్ బీమా పథకంలో ప్రీమియం చెల్లించేందుకు ముందుకు రాలేదు. దీంతో పంటలకు ఇన్సురెన్సు సౌకర్యం లేకుండా పోయింది. పంటలు నష్టపోయిన సందర్భాల్లో రైతులకు పరిహారం దక్కేది కాదు. దీనిపై రైతుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో అప్పటి ప్రభుత్వం ఒకరానికి రూ.10వేలు చెల్లిస్తామని భరోసా ఇచ్చింది. ఒక సారి మాత్రం పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయగా.. మరోసారి పంటలు నష్టపోయిన రైతులకు మొండి చేయి చూపించిందనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

తాజాగా నిర్ణయంతో ఊరట..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏటా 5.70లక్షల మంది రైతులు వ్యవసాయం చేస్తుంటారు. సుమారు 17లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు చేస్తుంటారు. గతంలో పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాకు గ్రామం యూనిట్‌గా, ఇతర పంటలకు మండలం యూనిట్‌గా బీమా సౌకర్యాన్ని నిర్ణయించారు. గత ఐదేండ్ల నుంచి ఆగిపోయిన బీమా సౌకర్యాన్ని మళ్లీ పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు రైతులు చెల్లించాల్సిన ప్రీమియంను కూడా ప్రభుత్వమే చెల్లించేలా ముందుకొచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వాతావరణం అనూహ్యంగా మారుతుండటం సహజం. మిగితా ప్రాంతాల కంటే ఇక్కడ ఎప్పుడు ఏ సమయంలో వాతావరణం ప్రతికూలంగా మారుతుందో అంతుచిక్కని పరిస్థితి ఉంటుంది. దీంతో ప్రభుత్వం తాజాగా బీమా సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడంతో ఉమ్మడి జిల్లా రైతులకు చాలా ప్రయోజనం కలుగుతుంది. ప్రకృతి విపత్తులు, అనావృష్టి, అతివృష్టితో పాటు అకాల వర్షాలు పంటలను అతలాకుతలం చేస్తుంటాయి. గత రెండేండ్లుగా జిల్లాలో ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోవడంతో వందలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ప్రభుత్వం నుంచి పరిహారం దక్కకపోవడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ పంటలకు ఇన్సురెన్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం దక్కనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. 34 ఏండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులంతా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడిగా గడిపారు. తాము చదువుకున్న రోజుల్లో చేసిన అల్లరి, స్నేహితులతో ఆడిన ఆటలు, అప్పటి మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. వాట్సప్ ద్వార మూడు నెలల నుంచి మిత్రులంతా తిరిగి ఒక చోట చేరాలని నిర్ణయించుకుని ఎక్కడెక్కడో ఉన్న వారందరినీ గ్రూప్‌లో చేర్చుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకరోజు ముందుగానే ఆత్మీయ సమ్మేళనం కోసం గ్రామానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. బాల్య స్నేహితులంతా ఒకేచోట చేరి సందడి చేయడంతో కార్యక్రమం ఆద్యంతం కోలాహల వాతావరణంలో సాగింది. తమతో పాటు వేల సంఖ్యలో విద్యార్థులకు చదువు చెప్పిన గురువులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తమ తోటి స్నేహితులకు ఆర్థిక సాయాన్ని సైతం అందించినట్టు తెలిపారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గురువులు రాజారెడ్డి, మోహనరావు, డి. నారాయణ, కె.రమేష్, భాస్కర్, గంగామణి, రాజన్న, నారాయణ రెడ్డి, పూర్వ విద్యార్థులు దుర్గం శేకర్, నరేంద్రబాబు, బి.శ్రీనివాస్, అంజన్న, ఆజాంఖాన్, స్వామి, రమేష్, పవన్, నాగరాజ్, వెంకట కృష్ణ రెడ్డి, తాజోద్దీన్, గంగాధర్, వాణి, స్వరూప, శ్రీదేవి, భవాని, సంగీత, సంధ్యా, ఇందిరా పాల్గొన్నారు.

రోగులకు మనోధైర్యం కల్పించి బరోసానివ్వాలి

- రిమ్స్‌ను సందర్శించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో చేరిన రోగులకు మనో ధైర్యం కల్పించి, ప్రభుత్వాస్పత్రిపై భరోసా కల్పించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. మంగళవారం రాత్రి రిమ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న గర్భిణులతో మాట్లాడారు. రిమ్స్‌లో వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ, గిరిజనుల ఆరోగ్య సేవల కోసం ఏర్పాటు చేసిన వార్డును సందర్శించి, గిరిజనులకు ప్రత్యేకంగా అందిస్తున్న సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలోని గిరిజన ఆరోగ్య సేవల హెల్ప్ డెస్క్‌ను సందర్శించి కార్యాలయ సేవలను పరిశీలించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు మంచి వైద్యం అందజేయాలని, అనేక పథకాలు కొనసాగిస్తున్నట్టుగా తెలియజేశారు. వైద్యసేవలు, పథకాలు ప్రజలకు అందేలా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు.

ఈ నెల 31 వరకు జొన్నల కొనుగోలుకు

నవతెలంగాణ-ఉట్నూర్

జొన్నల కొనుగోలుకు మే31 చివరి తేది అని పీఏసీఎస్ సీఈఓ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని రైతులు తమ జొన్నలను అమ్మేందుకు మే 31వ తేది మధ్యాహ్నం 12గంటల వరకు మార్కెట్ యార్డుకు తీసురావచ్చని పేర్కొన్నారు. రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ వినియోగించుకొని యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలని తహసీల్దార్ జానకి అన్నారు. యువత చెడు దారిలో కాకుండా పది మందికి ఉపయోగపడేలా మారాలని అన్నారు. ఉద్యోగం చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే స్వరాష్ట్రంలో అవకాశాలు ఎక్కువని పేర్కొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏఈఓ

నవతెలంగాణ-లోకేశ్వరం

విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని బిలోలి ఏఈఓ ఉమేశ్ సూచించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు ఖరీఫ్ సీజన్ పట్ల అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి రశీదులు పొందాలని సూచించారు.



ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్

నవతెలంగాణ-తలమడుగు

అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. మండలంలోని దేవాపూర్ ఎంఎస్ గార్డెన్‌లో సీపీఐ(ఎం) జిల్లాస్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర అంశం పై శ్రేణులకు బోధన చేశారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దేశానికి ఆనాడు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1921 లోనే తీర్మానం చేసి, కార్మిక కర్షక వర్గాలను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని తెలిపారు. కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలను పెట్టి బ్రిటిష్ ప్రభుత్వ దౌర్జన్యలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్మించి అనేక నిర్బంధాలను, జైలు జీవితాలను కమ్యూనిస్టు నాయకులు అనుభవించారాని తెలిపారు. ఈరోజు స్వాతంత్ర్య పోరాటంలో ఏ మాత్రం భాగస్వామ్యం కాని ఆర్ఎస్ఎస్, బీజేపీ లాంటి వారు నేడు ప్రజలకు దేశ భక్తి పాఠాలు భోదించడం సిగ్గుచేటని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్ర లేదని, నేడు స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించి ప్రజలను మోసం చేసేందుకు బయలుదేరిందని విమర్శించారు.



ప్రజలను మతం, కులం ఆధారంగా విభజిస్తూ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుందని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో ప్రజలకు ఏమి చేసామో చెప్పలేక ప్రధాన మంత్రి స్థానంలో ఉన్నవారే హిందూ, ముస్లిం అంటూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు ఆవలంబిస్తున్న బుద్ధి చెప్పేందుకు ప్రజలను చైతన్య పరుస్తూ పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు భీంరావు, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు మంజుల, సోమేశ్, నాయకులు లింగాల చిన్నాన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

గతంలో 10ఏండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రైతుల సంక్షేమానికి ఎం చేసిందో కేటీఆర్ సమాధానం చెప్పాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులపై లాఠీ చార్జీ జరిగిందంటూ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఆ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలన్నారు. రైతులను నమ్మించి మోసం చేసి జైలుకు పంపింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎరువులను అందజేస్తామని మోసం చేసిందని, రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. కేటీఆర్ ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పోలిసు, వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నా నియోజకవర్గంలో ఎక్కడైన నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న జరిగిన పోలింగ్‌కు సంబంధించి జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఆర్డీఓ వి.రాములు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళతో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో జరిగిన ప్రతి అంశం భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించవలసి ఉంటుందని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి వారికి జారీ చేసిన అనుమతి పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఉదయం 7.30 గంటల లోపు అధికారులు, సిబ్బంది హాజరు కావాలని తెలిపారు. లెక్కింపు సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థికి సంబంధించి కౌంటింగ్ ఏజెంట్ లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు.

ప్రయివేటు పనులకు.. పంచాయతీ ట్రాక్టర్..!



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

పంచాయతీ పనులకు ఉపయోగించాల్సిన ట్రాక్టర్‌ను ప్రయివేటు పనులకు వినియోగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలోని చెత్తను, గ్రామపంచాయతీ వివిధ పనులకు ఉపయోగించాల్సిన ట్రాక్టర్ ప్రయివేట్ కాంట్రాక్టర్‌కు అప్పగించారు.దీంతో ఆయన ఆ ట్రాక్టర్‌ను తన కాంట్రాక్ట్ పనులకు ఉపయోగించుకొని, ఆర్థికంగా లాభాలు పొందుతున్నాడు. అడిగే వారు లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని దనోర(కె) గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను అక్కడ పనుల చేస్తున్న ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. దీంతో ఆ కాంట్రాక్టర్ యదేచ్చగా రోడ్డు పనులు చేసుకుంటున్నాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులకు మాత్రమే ఈ ట్రాక్టర్‌ను ఉపయోగించుకోవాలి. అది కూడా ప్రతిరోజు చేసిన వివిధ పనులకు మైంటెనెన్స్ రిజిస్టర్‌లో ప్రయాణించిన దూరం, చేసిన పనులు, వాడిన డీజిల్ తదితర అంశాలను రోజుల వారిగా నమోదు చేయాలి. ఇక్కడ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ పనులకు వాడుతున్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించింది. ఆ అధికారులు దీనిపై దృష్టి సారించడం లేదా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారిపై, ట్రాక్టర్‌ను వినియోగించుకున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విత్తన దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలు ఉంచాలి

నవతెలంగాణ-నార్నూర్



ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలను, విత్తన దుకాణాల్లో ఉంచాలని సీఐ రహీమ్‌పాషా, ఏఓ రమేష్ సూచించారు. బుధవారం తాడిహత్నూర్‌లో విత్తన దుకాణాన్ని పరిశీలించారు. అన్ని రకాల విత్తనాలను తనికి చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చి మోసగిస్తే, డిలర్‌పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా నాగల్‌కొండ గ్రామంలో రైతులకు వాడాల్సిన వివిధ విత్తనాలపై అవగాహన కల్పించారు. విత్తనాలు ఎరువులు మందులు తీసుకునేటప్పుడు రైతులు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులకు, లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి కృష్ణ, రైతులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

షీటీం ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఓ కంప్యూటర్ సెంటర్‌ను షీటీం బృందం బుధవారం సదర్శించింది. ఈ సందర్భంగా అక్కడ కంప్యూటర్ టైప్ నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు షీటీం విధులపైన సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన సమాచారం ఇవ్వాలన్నారు. షీటీం నెంబర్ 8712659953కి కాల్ చేయాలని పేర్కొన్నారు. తమ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. ఎవరైనా బాధితులు డబ్బు రూపకంగా నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కాల్ చేయాలని సూచించారు. అలాగే మైనర్ అమ్మాయిలకు పెండ్లిళ్లు ఎక్కడైనా జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేయాలని, లేదా 100 కి కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీం బృందం ఇన్‌చార్జి బి.సుశీల, సత్యమోహన్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-బోథ్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ కేంద్రం పారామెడికల్ హెల్త్ వర్కర్ సుకేష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీలో పని చేస్తున్న కూలీలకు, అంబేద్కర్‌నగర్‌లోని మహిళలకు, పురుషులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సఖీ కేంద్రం అందించే ఐదు రకాల సేవలు కౌన్సెలింగ్ సేవలు, న్యాయ సహాయం, పోలీస్ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి గురించి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు, బాలికల చట్టాలు, గృహ హింస చట్టం, బాల్యవివాహాల చట్టం, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, తదితర చట్టాల గురించి, సఖి కేంద్రంలో వచ్చిన బాధితుల వివరాలను గోప్యంగా ఉంచబడతాయని అత్యవసర సమయాలలో సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్లు 181,100,1098,1930 14567 ఈ కాలంలో జరుగుతున్న హింసలు, లింగ సమానత్వం, విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ తిరుపతి, మాజీ సర్పంచ్ మస్కే తేజరావు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో రైతులకు సరిపడ విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు అదనపు కలెక్టర్ శ్యామలదేవికి వినతిపత్రం అందించారు. బుధవారం ఆమె చాంబర్‌లో కలిసిన నాయకులు రైతులు పడుతున్న ఇబ్బందులను తెలియజేస్తు విత్తనాల కొరత లేకుండా చూడాలని విన్నవించారు. పత్తి విత్తనాలు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ ఆరోపించారు. పంటకు నీరు, విత్తనాలు సరఫరాలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతు భరోసా పేరున ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి విస్మరించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, రైతు విభాగం నాయకులు రోకండ్ల రమేష్, ఆదిలాబాద్ ఎంపీపీ గంద్రత్ రమేష్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, విజ్జగిరి నారాయణ, లింగారెడ్డి, అడప తిరుపతి, గంగయ్య, శ్రీనివాస్, చాందాల రాజన్న పాల్గొన్నారు.

జూన్ 6లోగా ఏకరూప దుస్తులు పూర్తికావాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జూన్ 6లోగా విద్యార్థుల ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్ పూర్తికావాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో డీఆర్డీఓ, డీఈఓ అధికారులతో వసతి గృహాల, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టుటకు డీఆర్డీఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలకు పని అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలోని 1142 పాఠశాలల్లోని మొత్తం 67,178 ఉండగా, అందులో 32,238 బాలురు, 34,940 బాలికలు ఉన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా ఏకరూప దుస్తుల కుట్టుపని మొదలు పెట్టి జూన్‌లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు టార్గెట్ పెట్టుకోవాలని, ఈ పనులను పర్యవేక్షించాలన్నారు. దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈఓ ప్రణీత, డీఆర్డీఓ సాయన్న, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ ద్వారా ప్రవేశాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి బెస్ట్ ఆవైలబుల్ పథకము ద్వారా ఎంపికైన వివిధ పాఠశాలలో 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) లో ప్రవేశం కోరకు అర్హత గల ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాజర్షిషా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులు ఇంగ్లిష్ మీడియంలో 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి(రెసిడెన్షియల్)లో ప్రవేశాలు పొందడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 1వ తరగతిలో (45) సీట్లు 5వ తరగతిలో (47) సీట్లు అనగా మొత్తం 92 సీట్లు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థి, విద్యార్థిని కుటుంబ వార్షికాదాయం గ్రామీణ స్థాయిలో వార్షికాదాయం రూ.1 లక్ష 50 వేల, పట్టణ స్థాయిలో రూ.2లక్షలు ఉండాలని పేర్కొన్నారు. 1వ తరగతిలో ప్రవేశం కోసం 1 జూన్ 2018 నుంచి 31 మే 2019 మధ్య మాత్రమే జన్మించిన వారు ఈ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి, ఆదిలాబాద్ కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థి అన్ని ధృవ పత్రాలను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేసి 07-06-2024వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి, కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. అర్హులైన ధరఖాస్తుదారులను డ్రా ద్వారా ఎంపిక చేయబడుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9440628538 నెంబరుకు సంప్రదించాలని పేర్కొన్నారు.

అటవీశాఖ ఉద్యోగి రిమాండ్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలో స్థానిక అటవీశాఖలో కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగం నిర్వహిస్తున్న మంచికంటి ప్రశాంత్‌పై చీటింగ్ కేసులో రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపారు. ఆయన తెల్పిన వివరాల ప్రకారం... ఇతను స్థానిక రేంజ్ ఆఫీసులో 2016 నుంచి 2024 వరకు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ప్రభుత్వం తునికాకులు సేకరించిన కూలీలకు బోనస్ కొరకు జాబితాను పంపించాలని ఆదేశించగా, ప్రశాంత్ అనే కంప్యూటర్ ఉద్యోగి కూలీల జాబితాలో తన పేరుతో పాటు తన కుటుంబీకుల పేర్లను అకౌంట్ నెంబర్‌లతో సహా పంపించాడు. ఇటీవలే ప్రభుత్వం అటవీశాఖ ద్వారా 2016 నుంచి 2021 వరకు తునికాకులు సేకరించిన కూలీలకు మూడు నెలల కింద బోనస్ డబ్బులను రిలీజ్ అయ్యాయి. ఆ జాబితాలో ప్రశాంత్‌తో పాటు ఇతని కుటుంబీకుల పేరిట రూ.6,64,845 బోనస్ డబ్బు రావడంతో, దీంతో సంబంధిత శాఖా అధికారులు ఇతనిపై పోలీసు కేసును నమోదు చేయగా విచారణ అనంతరం కోర్టులో హాజరు పర్చగా బుధవారం రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై తెలిపారు.

విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు

- కలెక్టర్ రాజర్షిషా
- విత్తనాల షాపుల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులకు ఖరీఫ్‌లో పత్తి విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం పట్టణంలోని విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాశీ 659 రకం కోసం రైతులు బారులు తీరుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ దుకాణాల్లో తనిఖీ చేపట్టారు. షాపులకు వచ్చిన స్టాక్, రైతులకు విక్రయించిన వివరాలను డీలర్లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాలు కాకుండా ప్రభుత్వం గుర్తించిన విత్తనాలను వాడాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ పూర్తి స్థాయిలో విత్తనాలు అందుబాటులో ఉంచేలా చూస్తామన్నారు. ఆయనతో పాటు జిల్లా వ్యసాయ శాఖ అధికారి పుల్లయ్య, ఏఓ రమేష్ ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు..

ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లా రైతులకు ఖరీఫ్ సాగులో పత్తి విత్తనాల ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఒకే రకమైన పత్తి విత్తనాలను రైతులు అడగడం, చుట్టూ పక్కల మండలాల్లో దుకాణాలున్న గత సంవత్సరం తీసుకున్న షాపుల్లోను కొనుగోళు చేసేందుకు వస్తున్నారన్నారు. దీని కారణంగా రద్దీ పెరుగుతుందన్నారు. ఎండల నేపథ్యంలో షాపుల వద్ద తాగునీరు సౌకర్యాలు కల్పిస్తామని, టెంట్లు కూడా వేస్తామన్నారు. ఈ సంవత్సరం నాలుగు లక్షల వరకు పత్తి సాగు అయ్యే అవకాశాలున్నట్టు వ్యవసాయ శాఖ అంచనా ఉందన్నారు. దానికి తగ్గట్టుగానే 55 కంపెనీలతో మాట్లాడి 125 రకాల పత్తి విత్తనాలు పది లక్షలు అవసరమవగా 8 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయన్నారు. మిగితవి ఈనెల చివరి కల్ల వస్తాయన్నారు. రైతులు ఆధైర్యపడవద్దని సూచించారు. ఎండల కారణంగా దుకాణాలు కూడా ఉదయం 8 గంటలకు తెరిచేల డీలర్లతో సమావేశం నిర్వహించి ఆదేశిస్తామన్నారు.

విత్తన షాపులను సందర్శించిన ఎస్పీ...

జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టుటకు ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు చేపడుతున్నట్టు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్ మధ్యలోని విత్తనాల షాపులను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా యజమానులతో విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఒకే రకం విత్తనాలను కోరుకోవడంతో డిమాండ్ పెరిగిపోయిందని తెలియజేశారు. దానివల్లనే షాపుల వద్ద క్యూలైన్లను ఏర్పాటు చేయడంలో పోలీసుల బందోబస్తు నిర్వహించామని తెలిపారు. అన్ని షాపుల వద్ద సరైన క్రమబద్ధీకరణతో కూడిన వరుసక్రమాలను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రశాంతంగా రైతులు సంయమనం పాటిస్తూ వరుసక్రమాలలో విత్తనాలను షాపుల వద్ద నుండి తీసుకోవాలని, పోలీసులు తమ క్షేమం కోసమే విధులను నిర్వర్తిస్తుంటారనే విషయాన్ని గమనించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలు అడ్డుకట్టుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తే ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తున్నట్టు, ఈ క్రమంలోనే రెండు రోజుల కింద ఆదిలాబాద్ పట్టణంలో భారీ ఎత్తున దాదాపు 500 కిలోల 19 లక్షల విలువ చేసే నకిలీ విత్తనాలను పట్టుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, ఒకటో పట్టణ సీఐ కే.సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 1 నుంచి అమలు కానున్న నూతన చట్టాలు

- నూతన చట్టాలపై ప్రతి ఒక పోలీసుకు శిక్షణ తప్పనిసరి
- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా నూతన చట్టాలను అమలు కానున్న సందర్భంగా జిల్లా పోలీసులకు అవగాహన కార్యక్రమాలను, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పోలీసులు అందరికీ విడతలవారీగా నూతన చట్టాలపై శిక్షణను అందిస్తున్నట్టు తెలియజేశారు. బుధవారం పట్టణంలోని పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్ సమావేశం మందిరంలో హైదరాబాద్‌లో శిక్షణ తీసుకొని జిల్లా కేంద్రంలోని సిబ్బందికి శిక్షణను అందించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని సూచనలు చేశారు. దేశంలో న్యాయ వ్యవస్థలోని చట్టాలను మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుంచి అమలులోకి రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా నూతన చట్టాలలో మారిన సెక్షన్స్, చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్లుప్తంగా వివరించి తెలియజేయాలని సూచించారు. మారిన చట్టాలను అనుగుణంగా కేసులను నమోదు చేసే విధంగా పూర్తిగా సంసిద్ధమై ఉండాలని సూచించారు. అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిగా ప్రతి ఒక పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి. ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్‌కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి, తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారని అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ డి సురేందర్‌రావు, డీఎస్పీలు ఎన్.సురేందర్‌రెడ్డి, హసీబుల్ల, సీఐలు రమేష్, ఎ.రమాకాంత్, ఫణిధర్, జి.మొగిలి, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గతంలో తాంసి బస్టాండ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రస్తుత ఎమ్మెల్యే పాయల శంకర్ ఎలా ధర్నా చేశారో, అదే విధంగా నష్టపరిహారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి సాజిదొద్దిన్ అన్నారు. మంగళవారం రాత్రి అండర్ బ్రిడ్జి పనుల మెటిరియల్ ను తరలిస్తున్న క్రమంలో కాలనీవాసులు అడ్డుకున్నారని తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే జవాబు చెప్పాలని బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న తరుణంలో కొందరు కోర్టుకు వెళ్లారన్నారు. నష్టపరిహారానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకొని జీఓ కూడా ఇచ్చిందన్నారు. భవనాలు కూల్చివేసే సమయంలో పరిహారం ఇస్తామని పేర్కొందన్నారు. కానీ మంగళవారం రాత్రి అక్కడి నుంచి మెటీరియల్‌ను తరలించడం సరికాదన్నారు. గతంలో టెండర్ అయి పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. కానీ రాత్రి సమయంలో కేంద్ర బలగాల భద్రత నడుమ సామాగ్రిని తరలించేందుకు యత్నించారన్నారు. అక్కడ ఇబ్బంది కేవలం నష్టపరిహారమేనని, అప్పటికే గత ఎమ్మెల్యే జోగు రామన్న పూర్తి చేశారన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పరిహారం విడుదల కాలేదన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జూన్ 7 నుంచి తాంసి బస్టాండ్ వద్ద ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు.

షీటీం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు అవగాహన

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పీచర, సోన్ మండలంలోని వెల్మల్ గ్రామాల్లో బుధవారం షీటీం ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న స్థలం వద్దకు వెళ్లి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు మాట్లాడుతూ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియాలో తమ ఫొటోలను అప్లోడ్ చేయవద్దని, చేస్తే ఆకతాయిలు డీపీని ఫేక్ మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన ఫోటోలను సృష్టించి బ్లాక్ మెయిల్ చేస్తారని తెలియజేశారు. బస్టాండ్‌లో ఎవరు అయినా ఈవ్ టీజింగ్, వేదింపులకు గురి అయితే 100 లేదా 8712659550 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.



42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా తమ పోరాటం కొనసాగుతుందని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారని, బీసీ రిజర్వేషన్లు కేటాయించాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అన్ని జిల్లా కేంద్రాల్లో సదస్సులు, నిరసన ర్యాలీలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా జూన్ 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీసీల మహాధర్నా, జూన్ 15న సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు రాజీలేని పోరాటాలకు త్యాగాలకు బీసీ జనసభ నాయకత్వం సిద్ధమైందని అన్నారు. వెనుకబడిన వర్గాల ప్రజల దశాబ్దాల న్యాయమైన డిమాండ్ సామాజిక న్యాయసాధన పోరాటంలో బీసీ మేధావులు విద్యావంతులు, జర్నలిస్టులు, ఉద్యమకారులు, విద్యార్థులు, రైతులు మహిళలు పెద్ద ఎత్తున బీసీ జన సభ నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో జిల్లా బీసీ నాయకులు చిక్కాల దత్తు, హన్మమండ్లు యాదవ్, మహేందర్, ఆశన్న, రవికాంత్, మహేందర్, రమేష్, కేమ శ్రీకాంత్, నాగయ్య సతీష్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లి పరీక్షకు 215 మంది గైర్హాజరు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం జరిగిన మొదటి సంవత్సరం పరీక్షకు 1693 మంది విద్యార్థులు హజరు కావాల్సి ఉండగా, 1607 మంది విద్యార్థులు హాజరయ్యారు. 86 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన రెండవ సంవత్సరం పరీక్షకు 593 మంది విద్యార్థులు హజరు కావాల్సి ఉండగా, 464 మంది విద్యార్థులు హాజరయ్యారు. 129 మంది గైర్హాజరైనట్టు ఇంటర్ బోర్డు అధికారి రవీందర్ పేర్కొన్నారు.

అందుబాటులో విత్తనాలు.. ఆందోళన చెందవద్దు..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో వివిధ మండలాలలో 318 విత్తన డీలర్‌ల వద్ద 69,8,129 ప్యాకెట్ల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ దగ్గరలోని మండలంలోని విత్తన దుకాణంలో సంప్రదించి, కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లా రైతులు విత్తన లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో జిల్లాస్థాయి, మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులకు ఏ విత్తన దుకాణాదారుడైన గరిష్ట అమ్మకపు ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే లేదా పత్తి విత్తనాలు అందుబాటులో ఉండి ఇవ్వకుంటే మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. విత్తనాల కొనుగోలు లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయలని కొనుగోలు సమయములో విధిగా రశీదు పొందాలని పేర్కొన్నారు. పంటకాలం పూర్తి అయ్యేవరకు ప్యాకెట్ బిల్లు భద్ర పరుచుకోవాలని పేర్కొన్నారు.

ఏకకాలంలో విత్తనాలు అందేలా చూడాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని దీనికిగాను 11 లక్షల పైచిలుకు పత్తి విత్తన సంచులు జిల్లాకు అవసరమవుతాయని ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాధవ్ అన్నారు. అందులో ప్రధానంగా రాశీ కంపెనీకి చెందిన ఆర్సిహెచ్ 659 రకాన్ని వేయడానికి రైతులు మొగ్గు చూపుతున్నారని అన్నారు. రాశీ సీడ్స్ కంపెనీతో మాట్లాడి ఏకకాలంలో రెండున్నర లక్షల పత్తి విత్తనాల బ్యాగులను యుద్ధ ప్రాతిపదికన జిల్లాకు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఈ విషయమై బుధవారం హైదరాబాద్‌లో సీఎస్ శాంతికుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్ నేల స్వభావానికి ఈ వంగడం అనుకూలంగా ఉంటుందని అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను సైతం తట్టుకొని రైతులకు అధిక దిగుబడి వస్తుందన్నారు. రైతులంతా ఈ రకం ఎక్కువగా వాడుతారన్నారు, ఈ కారణంగా ఆర్సిహెచ్ 659 కు లింక్ చేస్తూ రాశీ సీడ్స్ కంపెనీ వేరే రైతులు అంటగట్టడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ పరిస్థితి రైతుల్లో గందరగోళాన్ని సృష్టిస్తుందన్నారు. ఇది అదునుగా భావించి ఆదిలాబాద్‌లోని డీలర్లు రైతులు ఇష్టపడని వంగడాలని అంటగట్టడానికి సిండికేట్‌గా మారి రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారుల సమక్షంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పరిచి డీలర్లకు అవగాహన కల్పించిన కానీ వారు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ రైతులను మోసం చేయడానికి సిండికేట్‌గా ఏర్పడ్డారని అన్నారు. ఈ విషయంలో సచివాలయం చోరవ తీసుకొని రాసి రైతులు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కోరం లేక వాయిదా పడ్డ సర్వసభ సమావేశం

నవతెలంగాణ-చింతలమానేపల్లి



కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. బుధవారం ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతన జరగాల్సిన సమావేశం కోరం లేక సమావేశాన్ని ఎంపీడీఓ కోట ప్రసాద్ వాయిదా వేశారు. సమావేశానికి మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖ, విద్యాశాఖ, ఆయా శాఖల అధికారులు హాజరైన మధ్యాహ్నం 12 గంటల వరకు సభ్యులు ఎవరు రాలేదు. కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీఓ ప్రకటించారు. తరువాత నిర్వహించే తేదిని ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు కూడా అంతంత మాత్రంగానే హాజరయ్యారు.

నవతెలంగాణ 3

కుమురంభీం ఆసిఫాబాద్

గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని చింతలమానేపల్లి మండలంలో దళితేతర కులానికి చెందిన కొంతమంది వ్యక్తులు దళితుల భూములు కబ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన బాధితులతో కలిసి అదనపు ఎస్పీ ప్రభాకర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలంలో ఎంపీపీ డుబ్బుల నానయ్యతో కలిసి కొంతమంది వ్యక్తులు దళితుల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వీరికి మండల తహసీల్దార్‌తో పాటు అధికారులు సహకరిస్తున్నారన్నారు. మండలంలో దళితుల భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు కల్పించుకొని భూములు రక్షించాలని కోరారు. కార్యక్రమంలో బాదితులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయం 9లోగా జాతీయ పతాకావిష్కరణ చేయాలన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయ ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది పాల్గొనాలని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే అధికారులు, అతిథులు, విద్యార్థులకు తాగునీరు, అల్పాహారం అందించాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. వేదిక అలంకరణ, షామియానాలు, ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఆర్డీఓ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రఫతుల్లా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

జూన్ 9న జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలో గల వసుంధర డిగ్రీ, జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీనరసింహంతో కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జిల్లాలో జరగనున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ప్రశ్నాపత్రాలను పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో 13 కేంద్రాలు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణ జరుగుతుందని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కేంద్రంలోకి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేస్తామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఒక వైద్య బృందాన్ని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో అధికారులు నియమ నిబంధనలను పాటించాలని సూచించారు.



అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

డీలర్లు, దళారులు విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల హసన్, శ్రీనివాస్ ఫెర్టిలైజర్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలు, ధరల పట్టికలను పరిశీలించారు. ఆయా దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను విత్తన ధరలపై అడిగి తెలుసుకున్నారు. విత్తనాల బ్యాగులు, రశీదులను పరిశీలించారు. రైతులు విత్తనాలు నాటిన తరువాత ఆ బ్యాగులను, రశీదులను భద్రపరుచుకోవాలని సూచించారు. దళారులు, డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి క్రిష్ణారెడ్డి, ఆసిఫాబాద్ ఇన్‌చార్జి మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమలేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-జైనూర్

టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బుధవారం సిర్పూర్(యు) మండలంలోని మహాగాంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వర్ రావ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్ రావ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేశామన్నారు. ఉపాధ్యాయులకు రాజకీయ జోక్యం లేని బదిలీల కౌన్సిలింగ్ వ్యవస్థను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా తీసుకువచ్చిన ఘనత తమ సంఘానిదేనని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రంలో టీపీటీఎఫ్ పేరుతో ఏర్పడి నేటికి 10 ఏండ్లు పూర్తి చేసుకుందన్నారు. అలాంటి ఏపీటీఎఫ్ వారసత్వాన్ని తెలంగాణ రాష్ట్రంలో టీపీటీఎఫ్ కొనసాగిస్తూ ఒక బలమైన సంఘంగా మారడం గర్వకారణమఅన్నారు. గడిచిన పదేండ్లలో విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. నూతన ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, మధ్యలో ఆగిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని, బదిలీ అయిన రిలీవ్ కానీ వారిని వెంటనే విడుదల చేయాలని, నెలల తరబడి పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పాఠశాలల్లో ఉన్న ఖాళీలు భర్తీ చేసేవరకు విద్యావాలంటీర్లను నియమించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు అనిత, హెచ్‌ఎం మారుతీ, ఆత్రం ఆనంద్ రావ్, కోట్నాక్, పాండురంగ్, జగ్జీవన్, భీంరావ్, తార, నాగోరావ్, ప్రభు, శంకర్, విజయ్, విశ్వనాథ్, జంగు, ఈశ్వర్, దినేష్, జీతేందర్, వినోద్ పాల్గొన్నారు.

పాఠశాలలు ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం పట్టణంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను జిల్లా విద్యాధికారి అశోక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు తమ పరిధిలో ప్రతి పాఠశాలను సందర్శించి పనుల పురోగతిపై పర్యవేక్షించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ప్రణాళిక ప్రకారంగా పనులు చేపట్టి 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతిరోజు నివేదిక అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నజ్రుల్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తుల కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్‌తో కలిసి సందర్శించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని, విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఏకరూప దుస్తులను సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా వారికి అవకాశం కల్పించామని, మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. దుస్తుల తయారీ పురోగతిపై ఏపీఎంలు, సీసీలు ప్రతిరోజు పర్యవేక్షించాలని, రోజువారి లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు తయారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

గుండెపోటుతో జైనూర్ మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-జైనూర్

జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మెస్రం లక్ష్మణ్ గుండెపోటుతో మరణించారు. మంగళవారం బీపీ తక్కువ కావడంతో జైనూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. బుధవారం గుండె పోటు రావడంతో చికిత్స పొందుతూ మరణించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మైనార్టీ నాయకులు ముంతాజ్ బీయాబాని, సహకార సంఘ చైర్మెన్ అన్ను పటేల్, కొడప అమృత్ రావ్, సార్‌మేడి జుగ్నాక దేవ్‌రావ్ తదితరులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేశారు. మేజర్ గ్రామపంచాయతీలో పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెలో నిలిచిపోయారు. సేవలందించిన మెస్రం లక్ష్మణ్ మరణించడంతో వ్యాపారస్తులు స్వచ్ఛంతంగా మార్కెట్‌ను బంద్ చేశారు. కుటుంబ సభ్యులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, ప్రజా, ఆదివాసీ సంఘాల నాయకులు, జర్నలిస్టులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

లోలెవల్ వంతెనలు..నిలిచిపోతున్న రాకపోకలు

- వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు
- ఊసే లేని హైలెవల్ వంతెనాల నిర్మాణం

నవతెలంగాణ-దహెగాం

వర్షాకాలంలో ఏటా వరదలు పోటెత్తిన సమయంలో రహదారిపైలోలెవల్ వంతెనలపై నుంచి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెనలు ప్రమాదకంగా మారుతూ ప్రజా రవాణాకు ఆటంకాలుగా తయారయ్యాయి హైలెవల్ వంతెనాలు నిర్మించాలని గ్రామస్తుల నుంచి డిమాండ్ వస్తున్న అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని కాగజనగర్ నుండి దహెగాం ప్రధాన రోడ్డుపై ఐనం గ్రామ సమీపంలో రెండు లోలేవల్ వంతెనలు ఉన్నాయి. ఇవి చిన్న పాటి వర్షానికి ఉప్పొంగి ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం కల్గిస్తున్నాయి. వాగు పొంగితే గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి. అలాగే కొత్మీర్ నుండి జెండగుడా, దుబ్బాగూడ వెళ్లే దారిలో సైతం లోలెవల్ వంతెన మాత్రమే ఉంది. అది కూడా వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో తాత్కాలికంగా పైపులు వేసి రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాలు అధికంగా కురిస్తే సమీప చెరువు నిండి మత్తడి నీరుతో ఒర్రె ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో అటు వైపు వెళ్ల లేక రోజుల తరబడి ప్రజలు, విద్యార్థులు నిరీక్షించాల్సిన పరిస్థితి. దహెగాం నుండి కల్వడా వెళ్లే దారిలో సైతం రెండు చోట్లా లోలెవల్ వంతెనలు ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



ఐనం గ్రామ సమీపంలోని లోలెవల్ వంతెన

జూన్ 3న ఆలయ భూమి కౌలుకు వేలం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కేశవ ఆలయం ఆధీనంలో ఉన్న సర్వే నెంబర్ 85లో గల భూమి ఒక సంవత్సరం కౌలు ఇవ్వడానికి జూన్ 3న జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ మినీ ఫంక్షన్ హాల్‌లో వేలం వేయనున్నట్టు ఆలయ ఈఓ గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా రూ.50 వేల ముందుగానే ధరావత్ సొమ్ముగా చెల్లించాలని పేర్కొన్నారు. వేలంపాట తర్వాత పూర్తి డబ్బు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాల కోసం 9618307962, 9885489088, 9908867600, 9491344496 నెంబర్ సంప్రదించాలని సూచించారు.

గ్రామాల్లో మహాకూటమిని బలోపేతం చేయాలి

- మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ కిరణ్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమిని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ తెలిపారు. బుధవారం పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇన్‌చార్జి ఇరిగిరాల భాస్కర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ, డివిజన్, మండల, గ్రామస్థాయిలో మాదిగ జాతి భవిష్యత్తు కోసం అన్ని విభాగాల నిర్మాణం శక్తివంచన లేకుండా చేయాలని సూచించారు. అందరిని కమిటీల్లో భాగస్వామ్యం చేసి అన్ని విభాగాల నిర్మాణం పటిష్ట పరచాలన్నారు. మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జిగా రేగుంట రామలింగం మాదిగ, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జులుగా ఇగురపు మల్లికార్జున్ మాదిగ, చిలుముల సురేష్ కుమార్ మాదిగ, కోగిల శ్రీమాన్ మాదిగ, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా దాసారపు రమేష్ మాదిగ, ఆయిల్ల రాజం మాదిగ, కాగజ్‌నగర్ ఇన్‌చార్జిగా నక్క శంకర్ మాదిగలను ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు గోగర్ల నరేష్ మాదిగ, చిలుముల పురుషోత్తం మాదిగ, నక్క స్వామి మాదిగ, రేగుంట స్వామి మాదిగ, అసంపల్లి వేణు మాదిగ, చిలుముల చక్రవర్తి మాదిగ, తిరుపతి మాదిగ, డి.రమేష్ మాదిగ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి

నవతెలంగాణ-రెబ్బెన

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మండలంలోని తుంగెడ గ్రామానికి చెందిన డోంగ్రి బట్టయ్య (90) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే తుంగడ గ్రామంలో నివాసం ఉంటున్న డోంగ్రి బట్టయ్య ఈనెల 19న గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి నడుచుకుంటూ వెళుతున్నాడు. అదే గ్రామానికి చెందిన డోంగ్రి శశిధర్ టాటా ఎస్ గోల్డ్ వాహనాన్ని అజాగ్రత్తగా రివర్స్ తీస్తున్నాడు. ఈ క్రమంలో బట్టయ్యను బలంగా ఢీ కొట్టాడు. కిందపడి గాయాల పాలైన బట్టయ్యను కాగజ్‌నగర్ తరలించి చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతుడి కుమారుడు డోంగ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

మానవత్వం చాటిన చిన్నారులు



నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రానికి చెందిన చిన్నారులు అద్వైత్ గౌడ్, అరుష్ గౌడ్, అరవ్, అధిత్రి, అభినందన్‌లు మానత్వం చాటారు. ఇటీవల అయ్యో పాపం అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలు అని నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి స్పందించారు. నానమ్మ తాతయ్య ఛాయదేవి, సత్యానారాయణ గౌడ్ పెళ్లి రోజు సందర్భంగా అనాథ పిల్లలకు క్వింటాల్ బియ్యం, పప్పులు, నూనె క్యాన్, సబ్బులు ఇతర నిత్యావసర వస్తువులను అందించి శభాష్ అనిపించుకున్నారు. చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి దీన స్థితిలో అమాయకంగా ఉండడంతో పిల్లలు సైతం పాపపాప అంటూ రెండు నెలల శిశువును ఆడించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి ఛాయాదేవి, సత్యనారాయణ గౌడ్ మనుమలు, మనుమరాలు తమ పాకెట్ మనీ, తల్లిదండ్రుల సహకారంతో ఈ సాయం చేశారు. పిల్లలు చేసిన సాయానికి బాధిత కుటుంబం సంతోష పడింది. ఈ చిన్నారులను మండల వాసులు అభినందించారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి బాదిత కుటుంబానికి అండగా ఉండాలని కోరుతున్నారు.

పట్టణ సమస్యల సత్వర పరిష్కారం

- మున్సిపల్ కమిషనర్ భూజంగరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పట్టణంలోని సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ కమిషనర్ భూజంగరావు అన్నారు. బుధవారం పట్టణంలోని నూర్‌నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించినట్టు తెలిపారు. మూడు రోజులుగా కాలనీలో పైపు పగలడంతో మిషన్ భగీరథ నీరు అందలేదని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకురావడంతో సమస్యను పరిష్కరించామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం తాగునీరు విద్యుత్తు తదితర సమస్యలుంటే ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-రెబ్బెన

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి అధికారులు కోరారు. గోలేటి, మాదారంలోని సింగరేణి ఆధ్వర్యంలో గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో జూన్ 2న 10వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం జీఎం కార్యాలయం నుండి బస్ స్టాండ్ వరకు తెలంగాణ రన్, సాయంత్రం సీఈఆర్ క్లబ్‌లో స్టాల్స్ ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులు, ఉత్తమ సేవా సభ్యులకు సన్మానం, ప్రతిభ గల విద్యార్థులకు బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు. ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరై ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వర్షాకాలం రానున్న నేపథ్యంలో విద్యుత్ లైన్‌ల చెకింగ్, మరమ్మతుల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సదాశివ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు కేబీ చౌక్ నుండి జైలు వరకు కోర్టు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆదర్శ కళాశాల దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి గడువు ఈ నెల 31 వరకు పొడిగించినట్టు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ గడువు 25న ముగియగ విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసి, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో గ్రూపుకు 40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉండగా, పదవ తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌మోడల్‌స్కూల్.కామ్ వెబ్‌సైట్‌లో ద్వారా ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా బోనాలు

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని గిరవెల్లి గ్రామంలో బుధవారం గ్రామ దేవత పోచమ్మ ఆలయం వద్ద బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో బోనాలతో శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పెద్దసంఖ్యలో గ్రామస్థులు పాల్గొని మొక్కలు చెల్లిచుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

దేవాపూర్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరు కమ్యూనిటీ సీసీ కెమెరాలను దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులతో కలిసి మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు దోహదపడుతాయని, ప్రతి కాలనీల్లో ప్రజలు సీసీ కెమెరాలు పెట్టుకుంటే కాలనీలో ఏ సమస్య ఎదురైనా వెంటనే గుర్తించడానికి వీలు ఉంటుందన్నారు. ప్రతి గ్రామాల్లో, కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వడదెబ్బతో యువకుని మృతి

నవతెలంగాణ-తాండూర్



మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్బపూర్ గ్రామానికి చెందిన టోకెమ్ భీమ్రావు(26) మృతి చెందినట్లు మాదారం ఎస్ఐ అనూష తెలిపారు. సోమవారం తన స్నేహితులతో కలిసి సోనాపూర్‌కి పెళ్లికి నడుచుకుంటూ వెళ్ళాడు మంగళవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చాడని తెలిపారు. ఇంటికి వచ్చిన గంటలోపే వాంతులు అయ్యాయి. వాంతులు ఎక్కువ అయ్యేసరికి బుధవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం 5:30 గంటలకు మృతి చెందాడు. మృతుని పెదనాన టోకెం దోభి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



నవతెలంగాణ-జైపూర్

నియోజకవర్గం పరిధిలో పండించిన వరి ధాన్యం ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా ఇచ్చారు. అమెరికా నుంచి వచ్చిన ఆయన బుధవారం నియోజకవర్గంలో పర్యటించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. అకాల వర్షాలతో పంటలకు జరిగిన నష్టంపై రైతులు ఏమాత్రం అధైర్యపడవద్దని అన్నారు. పంటలకు జరిగిన నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో పాటు నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం పరిధిలో వరి ధాన్యం కొనుగోలు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని, మిగిలిపోయిన ధాన్యం రెండు మూడు రోజుల్లో కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. మిల్లుల్లో ధాన్యం నిలువ చేయడానికి స్థలం లేకపోవడంతో దింపుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించామని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ ఏరియాల్లో గల రైస్ మిల్లులు సందర్శించి మిల్లు యజమానులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయంలో చొరవచూపాలని అన్నారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి వుండాలని గోదాముల్లో స్పేస్ లేకపోవడాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన నిల్వలను తగ్గిస్తూ స్పేస్ కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యంపై బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫయాజోద్దీన్ నాయకులు ఆసంపల్లి శ్రీకాంత్, మంతెన లక్ష్మన్, శీలం వెంకటేశం, ముక్త శ్రీనివాస్, అర్కె సంతోష్, సుంకరి శ్రీనివాస్, చిప్పకుర్తి దుర్గయ్య, కటూకూరి సత్యం, కల్కి రమేష్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయాలు అరికట్టాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో నకిలీ విత్తనాల తయారీ, రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, సీపీ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో బీటీ పత్తి విత్తనాలతో పాటు బోల్ గార్డ్-1, 2 రకాలను చట్టబద్ధంగా ఉపయోగించడం జరుగుతుందని, బోల్‌గార్డ్-3 రకాన్ని నిషేధించడం జరిగిందని, వీటిని ఉపయోగించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ విత్తనంలో మానవులకు ఆరోగ్య సమస్యలు(క్యాన్సర్) ఉత్పన్నం కావడంమే కాకుండా ప్రకృతి కాలుష్యం జరుగుతుందని, వృక్షజాలంపై ప్రభావం పడి భూసారం క్షీణించి దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. విత్తన చట్టం, పర్యావరణ చట్టం 1955 సెక్షన్ 3 ప్రకారం ఈ రకమైన విత్తనాలను నిషేధించడం జరిగిందని, రైతులు నకిలీ, పర్యావరణానికి, మానవాళికి హాని కలిగించే విత్తనాలు, ఎరువులను వినియోగించకుండా మండల స్థాయి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, నకిలీ, నిషేధిత విత్తనాల నిల్వ, పంపిణీ కేంద్రాలను గుర్తించి స్వాధీన పర్చుకోవాలని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, డీసీపీ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ పాల్గొన్నారు.

సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-జన్నారం

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు దశల వారిగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని రామ్‌తండా, హాస్టల్ తండా, కవ్వాల్ తదితర గ్రామాల్లో విస్తతంగా పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలైన నీటి, రోడ్డు, డ్రైనేజీ,, కరెంటు సమస్యలను త్వరలో పరిష్కరి స్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 4 నెలలలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల బీమా కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా మీ సమస్యల పరిష్కా రం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కవ్వాల్ గ్రామంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మోహన్‌రెడ్డి, ముత్యం రాజన్న ఏనుగు సుభాష్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మత్స్య శంకరయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రియాజుద్దీన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇసాక్, పసియుల్లా, సీనియర్ నాయకులు మామిడిపల్లి ఇందయ్య, దుమల రమేష్, ముజ్జు, షాకీర్, రవిగౌడ్ పాల్గొన్నారు.



కమ్యూనిటీ పోలిసింగ్‌తో సత్ఫలితాలు

- రూ.2.62 లక్షల నగదుతో పట్టుబడ్డ దొంగ
- రూ.10.97 లక్షల వెండి, బంగారు ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-జైపూర్





దొంగతనాలకు పాల్పడుతున్న నిందితున్ని పట్టుకోవడంలో కమ్యూనిటీ పోలీసింగ్ సత్ఫలితాలిస్తోందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి పోలీసులకు చిక్కిన నిందితుడి వివరాలు వెల్లడించారు. వేమనపల్లి మండలం కలమలపేట్ గ్రామానికి చెందిన సల్పల శ్రీనివాస్(45) మండలంలోని క్యాతన్‌పల్లి గ్రామానికి చెందిన నెందుగూరి రామన్న ఇంటిలో దొంగతనం చేసినట్లు తెలిపారు. ఈ నెల 25, 26 తేదీల్లో అర్ధరాత్రి జరిగిన దొంగతనానికి సంబంధించి అందిన పిర్యాదు మేరకు నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్‌తో పాటు చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ సిబ్బందితో కలిసి నిందితున్ని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుని కోసం గాలిస్తున్న క్రమంలో బుధవారం మల్లంపేట్ శివారుల్లో వాహణాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు సల్పల శ్రీనివాస్ పట్టుబడినట్లు వెల్లడించారు. పట్టుబడిన శ్రీనివాస్ వద్దన గల బ్యాగ్ తనిఖీ చేయగా బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ.2,62,600 నగదు లభించినట్లు తెలిపారు. ఈ మేరకు అండర్ సెక్షన్ 457, 380, 75 ఐపీసీలతో కేసు నమోదు చేసి నిందితున్ని న్యాయం స్థానంలో హాజరుపర్చినట్లు వెల్లడించారు. నిందితుడు గతంలో కూడా వేమనపల్లి మండల పరిధిలో గల వివిధ గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఇప్పటికే కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. నిందితుని నుండి స్వాధీనం చేసుకున్న వెండీ బంగారు ఆభరణాలు బంగారు నక్లెస్‌లు(2) ఒక్కొక్కటి తులం నర, గొలుసులు (3) ఒక్కొక్కటి 3 తులాలు మొత్తం 9 తులాలు, బంగారు మాటీలు (2) పావు తులం, చెవి రింగులు (2) పావు తులం, బంగారు ఉంగరం 0.75 గ్రాములు, రెండు బంగారు ఉంగరాలు 1.5 గ్రాములు, వెండి కాళ్ల పట్టీలు 6 తులాలు, నగదు రూ.2,62,600 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-నస్పూర్

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఆర్పీ-3 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. గత ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.29 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, గత రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు దారి మళ్లించడం వలన సింగరేణి సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు బాగుండాలంటే నూతన బొగ్గు గనులను తీసుకురావాలన్నారు. నూతన బొగ్గు గనులు ప్రారంభించాలంటే రూ.వేలకోట్లు అవసరమని, ఈ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సంస్థకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణి సంస్థ నూతన యంత్రాలను కొనుగోలు చేయాలన్నారు. ఈ వార్షిక సంవత్సరం సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాల వాటాను కార్మికులకు జూన్ నెలలోనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఫిట్ కార్యదర్శి మురళీ చౌదరి, మైనింగ్ స్టాప్ నాయకులు మారుపెల్లి బాబు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి ఆఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శులు మోతె లచ్చన్న, గొల్లపల్లి రాంచందర్, ఆడెపు మల్లికార్జున్, నాగేశ్వరరావు, తవటం మల్లేష్, అంబాల రవి, రామోజీ, గాజుల ప్రభాకర్, సురేష్, రాజకుమార్ పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్



మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో రామగుండం సీపీ శ్రీనివాస్‌తో కలిసి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం పూర్తి స్థాయిలో నిరోధించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యా సంవత్సరంలో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమవుతాయని, విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, అసాధారణ ప్రవర్తన కలిగిన విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించడానికి వసతిగృహాలు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను డ్రగ్స్‌కు (మద్యం, గంజాయి, సిగరెట్లు ఇతరత్రా) ప్రభావితం చేసే ప్రక్రియను గుర్తించి సమచారాన్ని సేకరించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆబ్కారీ-మద్యనిషేధ, ఆదాయ పన్ను శాఖలు సమన్వయంతో చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సీడీపీఓలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ ఉత్పత్తి, రవాణాను అరికట్టడంలో టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్‌తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీఓ వి. రాములు, హరికృష్ణ, ఆబ్కారీ- మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, మానసిక వైద్య నిపుణులు కె. సునీల్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య కేంద్ర పన్ను శాఖ అధికారి శ్రావణ కుమార్, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో తాగు నీటి సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-నస్పూర్



కలెక్టరేట్ ప్రాంగణంలోనే త్రాగు నీరు అందుబాటులో లేక వివిధ పనుల నిమిత్తం వచ్చిన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగు నీటి సౌకర్యం కల్పించాల్సిందిగా సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వచ్చిన నాయకులు మాట్లాడుతూ జిల్లా కార్యాలయంలోనే ఇలా ఉంటే గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితి ఇంక ఎంత దారుణంగా ఉంటుందో అర్థమవుతుందని అన్నారు. అన్ని జిల్లా కార్యాలయలు ఒకే చోట ఉండడంతో ఎంతో మంది ఇక్కడికి వచ్చిన ప్రజలు ఎండ తీవ్రతకు దాహం తీర్చుకో వడం కోసం ఒక్క గ్లాస్ మంచినీళ్ళు కూడ దొరకడం లేదన్నారు. వివిధ శాఖల కార్యాలయాల్లో అక్కడి అధికారుల కోసం, సిబ్బంది కోసం కొన్ని చల్లటి నీళ్ల డబ్బులు తెచ్చుకొని రహస్యంగా తాగుతున్నారని ఆరోపించారు. దాహం వేసిన ప్రజలు మంచి నీళ్ళ కోసం కార్యాలయం మొత్తం తిరిగి, తిరిగి ప్రాణాలు కాపాడుకోవడం కోసం చివరికి కలెక్టరేట్ ప్రాంగణంలో గడ్డికి గార్డెన్‌కు వాడే నీళ్లను తాగుతున్నారని వాపోయారు. కొంత మంది బయటకు వచ్చి నీటిని కొనుక్కొని తాగే పరిస్తితి ఏర్పడిందన్నారు. కలెక్టర్, అన్ని శాఖల అధికారులు ప్రజలకు మంచి నీళ్ళ సౌకర్యం కల్పించడం కోసం తగు చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, బోడెంకి చందు పాల్గొన్నారు.

ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి అరిగెల మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్సల్టెన్సీ ఫీ పేరుతో అలాగే ఎమర్జెన్సీ పేరుతో రూ.500 నుండి రూ.1000 తీసుకుంటున్నారని, కన్సల్టెన్సీ ఫీ రద్దు చేయాలన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కొన్ని హాస్పిటల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ పేరుతో హాస్పిటల్స్ నడిపిస్తూ కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. 24 గంటలు వైద్య సేవలు అందించకుండా డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదన్నారు. అవసరం ఉన్న లేకున్నా హాస్పిటల్‌లలో టెస్ట్‌ల పేరుతో రూ.1000 నుండి రూ.2000 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మిడివెల్లి రాజ్ కుమార్, ఉప్పులేటి రాజశేఖర్, తిరుపతి, నవీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-జైపూర్

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. హైదరాబాద్ నుండి చెన్నూర్ నియోజకవర్గానికి వస్తున్న వివేక్ వెంకటస్వామిని బుధవారం ఇందారం, జైపూర్ మండల కేంద్రంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజోద్దీన్‌తో పాటు సీనియర్ నాయకులు చల్ల సత్యనారాయణరెడ్డి, పలువురు నాయకులు మండల కోఆప్షన్ సభ్యుడు జైనోద్దీన్, గుడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ముదాం రమేష్, లక్ష్మినారాయణరెడ్డి, అన్నం వెంకన్న, నామాల తిరుపతి, మహమ్మద్ అంకుష్, గోనె నర్సయ్య, సత్యనారాయణరావు, మిట్టపల్లి గట్టయ్య, బోయిని సంపత్, రామారావు, కుందారం శేఖర్, మంతెన లక్ష్మన్ శీలం వెంకటేశం, అంబల్ల రవి, కలికి రమేష్, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

సింగరేణిలో లేబర్ కమిషనర్ పర్యటించాలి



నవతెలంగాణ-నస్పూర్

కాంటాక్ట్ కార్మికులకు కార్మిక చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, దీంతో తీవ్రంగా నష్టపోతున్నారని లేబర్ కమిషనర్ సింగరేణిలో పర్యటించాలని ఏఎస్‌సీకేఎస్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందారం ఓబీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలు అమలవుతున్నాయోలేదో తెలుసుకోవాలని, ఓబీలలో పనిచేస్తున్న బ్లాస్టింగ్, వోల్వో డ్రైవర్‌లు, డంపర్ ఆపరేటర్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కనీస వేతనాలు అమలు కాక, కార్మిక చట్టాలు తెలియక అనేక విధాలుగా, ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా తీవ్రమైన పని ఒత్తిడి, కక్ష్య సాధింపు చర్యలు, పని భద్రత లేకుండా చేయడం లాంటివి జరుగుతున్నాయని, వీటిపై ఫిర్యాదు చేసిన, చర్యలు తీసుకునే అధికారులే లేరని ఆరోపించారు. ఈ నిర్లక్ష్యం మూలంగా ఆ కార్మికులకు చట్టాలు అమలు కావడం లేదని, ఇలాంటి పరిస్థితులలో కార్మికులకు భరోసా ఇచ్చే విధంగా లేబర్ కమిషనర్ పర్యటించి క్షేత్రస్థాయిలో కార్మిక చట్టాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా స్వాధీనం

నవతెలంగాణ-మంచిర్యాల



పట్టణంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో కామధేను ట్రేడర్స్‌లో నిలువ ఉంచిన 10 బ్యాగుల పొగాకు, గుట్కాను మంచిర్యాల పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని మంచిర్యాల పట్టణ సీఐ బన్సిలాల్ తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం గుట్కా, పొగాకు సరఫరా అరికట్టుటలో భాగంగా సమాచారం మేరకు పొగాకు సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. నిలువ చేసిన నిందితుడిపై కేసు నమోదు చేసి మంచిర్యాల ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు అప్పగించినట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

మిషన్ భగీరథ నీళ్లు వృధా

నవతెలంగాణ-నేరడిగొండ



మండల కేంద్రంలోని వడూరు సమీపంలో మిషన్ భగీరథ నీరు వాల్ లీకేజ్‌తో మిషన్ భగీరథ నీరు వృధా అవుతున్నాయి. నేరడిగొండ నుంచి వడూరు గ్రామానికి వెళ్లే మిషన్ భగీరథ నీరు ఆ వాలు ద్వారా వడూరు గ్రామంలో సప్లై జరుగుతుంది. కానీ గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో వాల్ చెడిపోవడంతో లికేజీ అవుతున్నాయని, అసలే వేసవికాలం నీరు దొరకని పరిస్థితి నెలకొందని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వాల్‌ను మరమ్మతులు చేయించి నీరు వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా గూడ అశోక్

నవతెలంగాణ-జన్నారం



బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మండల ఉపాధ్యక్షుడిగా గూడ అశోక్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు కానిగంటి లక్ష్మణ్‌వర్మ తెలిపారు. ఈ సందర్భంగా నియమితులైన గూడా అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి నుండి బీసీ కుల హక్కుల కోసం తన వంతుగా పోరడుతానని బీసీ కులాల ఉన్నతికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కోకన్వీనర్ కదార్ల నరసయ్య మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, మండల ప్రచార కార్యదర్శి వన్నాల మల్లేష్, మండల బీసీ సంఘం నాయకులు పేరం మహేందర్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని చింతగూడ, పెద్దనపల్లి గ్రామాల్లో బుధవారం వ్యవసాయ అధికారులు రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వ్యవసాయాధికారిని దేవులపల్లి వందన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదును తప్పకుండా తీసుకోవాలన్నారు. లూజు విత్తనాలు క్రయ, విక్రయాలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విత్తన పాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసే తేదీని చూసుకోవాలని వివరించారు. గ్రామాలల్లో తక్కువ ధరకు గాని ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలను వ్యవసాయాధికారులకు తెలపాలని సూచించారు. పీఎం కిసాన్ లబ్దిపొందే రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసేకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు అంజలి, రమ్య, రైతులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి కానుకూరు గ్రామానికి చెందిన నిడుకూరి సురేష్ (32) ఆత్మహత్యకు పాల్పడి బుధవారం తెల్లవారు జామున ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఏఎస్ఐ నాగరాజు తెలిపారు. మధ్యానికి బానిసైన సురేష్ ఈ నెల 27న తమ తోట వద్ద పడుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిన సురేష్ తెల్లవారే సరికి అపస్మారక స్థితిలో పడివుండటం కుటుంబ సభ్యులు గుర్తించారు. వెంటనే మంచిర్యాల పట్టణంలో గల శ్రీనివాస నర్సింగ్ హోమ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. నిడుకుడి బాపు లక్ష్మిలకు నాలుగవ సంతానమైన సురేష్‌కు ఇంకా వివాహం కాలేదు. తల్లితండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

క్షయ వ్యాధుని నిర్మూలించడమే లక్ష్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

2025 నాటికల్ల క్షయా వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వాలు నిర్ణయించాయని, దానికి అనుగుణంగా అందించే బీసీజీ టీకాలను వేయనున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీసీజీ వ్యాక్సిన్‌పై మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెక్టర్ ద్వారా టీకాలు ఎలా వేయాలని, ఎవరికి వేయాలో ట్రైనర్లు వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి వైద్య సిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పొగా తాగే వారు, డయాబెటిక్ ఉన్న వారితో పాటు బాడి మాస్ ఇండెక్స్ ప్రకారం తక్కువ బరువు ఉన్న వారిని గుర్తించి ఇంటింటి సర్వేలో వివరాలను ఆరోగ్య సిబ్బంది నమోదు చేస్తారన్నారు. టీబీ మందులు వాడిన వారు, టీబీ రోగితో సన్నిహితంగా ఉంటే 18 ఏండ్ల వయస్సుపైబడిన వారితో పాటు 60 ఏండ్లు దాటిన గుర్తించి టీకాలు వేసేలా ప్రణాళికలు చేస్తామన్నారు. జూన్ చివరి వారం నుంచి వ్యాక్సినేషన్ అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్, క్షయా నివారణ జిల్లా అధికారిణి సాయి ప్రియ పాల్గొన్నారు.

మిల్లింగ్ చేసిన బియ్యాన్ని అప్పగించాలి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని మిల్లర్లు నిబంధనలకు లోబడి మిల్లింగ్ చేసిన బియ్యాన్ని వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ సూచించారు. బుధవారం మండలంలోని రేచిని గ్రామంలోని వాసవి మాత రైస్ మిల్లు సందర్శించారు. మిల్లులోని నిల్వలను, స్టాకు రిజిస్టర్‌లను పరిశీలించారు. మిల్లర్ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయరాదని తెలిపారు.

అధికారిక కార్యక్రమాలకు పిలువటం సరికాదు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకుండానే అధికారిక కార్యక్రమాలకు పిలువవడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాలకు గుర్తింపు పత్రం ఇవ్వకుండానే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా (ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ)యూనియన్లను పిలువడం సరికాదని దీనిని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిగి ఐదు నెలలు గడుస్తున్న గుర్తింపు పత్రం ఇవ్వకుండా ఉండటం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వకుండా అనేక అధికారిక కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా మైన్ లెవెల్ నుంచి సింగరేణి ఉన్నత స్థాయి అధికారిక కార్యక్రమాలకు పిలుస్తున్నదని, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించటమేనని పేర్కొన్నారు.

కన్నుల పండుగగా బీర్ణ పూజలు

నవతెలంగాణ-నస్పూర్

సీతారాంపల్లిలోని కురుమ గొల్లల కుల గురువు అయ్యల్ల బీరయ్య-కామరాతిల నాగవెల్లిని శీర్షా ఒగ్గు బీర్ణ పూజారులు దాదాపు 1000 మంది భక్తుల ఆధ్వర్యంలో కుల పెద్ద, కమిటీ మెంబర్ల సహకారంతో బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. బీరయ్య దేవునికి మొక్కుకున్న కులస్తులు బోనాలను బీర్న కళాకారులు ఒంటినిండా గంధం పూసుకుని వారి కులాచారం ప్రకారం డోలు తాళాలతో విన్యాసం చేసుకుంటూ బీరయ్య గుడికి ఘనంగా తీసుకురావడం జరిగింది. అనంతరం నాగవెల్లి పట్నం వేసి కుల సాంప్రదాయం ప్రకారం అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా భక్తజనులు రావడం విశేషం. వచ్చే భక్తుల కోసం కుల పెద్ద సౌడ మల్లేష్‌తో పాటు కమిటీ మెంబర్లు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చలవ పందిర్లు వేశారు. ఈ నాగవెల్లి కార్యక్రమానికి బీర్న పూజారులు వేసిన అక్క మహంకాళి వేశధారణతో పాటు బీరయ్య కామరాతి, బోయెడు భోగన్న వేషధారణతో ఒగ్గు కథ చెబుతూ వచ్చిన భక్తులందరినీ కను విందు చేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు భక్తులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గుంతల మయం.. గుండెల్లో భయం..!

- అడుకో గుంత.. అధ్వానంగా ఆర్ అండ్ బీ రోడ్లు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు, ప్రయాణికులు
- గ్రామాలకు రాని ఆర్టీసీ బస్సు





నవతెలంగాణ-లోకేశ్వరం

ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్టుగా గ్రామీణ ప్రాంత రహదారులు తయారయ్యాయి. అడుకో గుంతతో వాహనదారుల నడ్డీ విరిచేలా కంకర తేలి అధ్వానంగా మారాయి. మండలంలోని సేవాలాల్ తండా నుంచి సాత్గాం గ్రామం వరకు 7కి.మీ ఉన్న రహదారి గుంతల మయంగా మారి, ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. గతంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపైన తారు లేచిపోయి గుంతలు ఏర్పాడ్డాయి. ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అనునిత్యం వందల సంఖలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. నాలుగు గ్రామాల ప్రజలు ఆ రహదారి గుండా నిత్యం మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. వాహనదారులు తమ వాహనాలు తరుచూ చెడిపోవడంతో పాటు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లు గడుస్తున్న తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు ఎరుగమని, ఈ విషయం పలు మార్లు అధికారులకు విన్నవించామని అన్నారు. ఈ మార్గం గుండా ఆర్టీసీ అధికారులు కనీసం బస్సు సౌకర్యం కల్పించడం లేదని ప్రభుత్వం తీరును తప్పుబడుతున్నారు. ప్రయివేటు వాహనాల ద్వారా ప్రయాణాలు సాగించి, తరుచూ ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మీ పథకాన్ని అమడ దూరంలో ఉన్నామని పథకాన్ని వినియోగించుకోలేక పోతున్నామని మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, తమ గ్రామాల్లో ప్రాథమిక విద్య మాత్రమే ఉందని, ఉన్నత చదువులకు భైంసా, లోకేశ్వరం వెళ్లాలంటే ప్రయివేటు వాహనాలే దిక్క పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.





వాహనాలు మొరాయిస్తున్నాయి

యోగేష్, హొద్గాం గ్రామం



రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం గుంతల రోడ్డులో ప్రయాణం చేయడంతో వాహనాలు మొరాయిస్తున్నాయి. నెలనెల మరమ్మతులకు ఖర్చు చేయాల్సి వస్తుంది.

మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

ప్యాదరి పోతన్న, పొట్టపల్లి(ఎం)



మా గ్రామాలకు రోడ్డు గుంతల మయంగా ఉంది. ఈ రోడ్డు ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది. బస్సు సౌకర్యం కల్పిస్తే, ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు, మహాలక్ష్మీ పథకం వినియోగించుకునేందుకు మహిళలకు సౌకర్యంగా ఉంటుంది.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

దేవేందర్, సాత్గాం గ్రామం



గుంతలమయంగా ఉన్నరోడ్డును అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించాలి. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి.

తరుచూ ప్రమాదాలకు గురవుతున్నాం

సాయి కుమార్, పొట్టపల్లి(ఎం)



మండల కేంద్రం నుంచి తమ గ్రామానికి వెళ్లాలంటే నరక ప్రాయంగా ఉంది. అడుగడున గుంతలు ఉండటంతో ప్రయాణం చేయాలంటే జంకుతున్నాము. తరుచూ ప్రమాదాలకు గురవుతున్నాము. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది.

చెరువులను కబ్జాదారుల నుంచి కాపాడాలి



నవతెలంగాణ-నస్పూర్

చెరువులు, కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడంకి చందు డిమాండ్ చేశారు. బుధవారం మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, మత్స్య శాఖ ఏడీ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా భూముల ధరలు పెరిగే సరికి భూకబ్జాదారుల నుంచి చెరువులు కుంటలు కాపాడాలన్నారు. నాణ్యమైన ఉచిత చేప, రొయ్య పిల్లలు మత్స్యకారులకు అందించాలని, ఉచిత చేప పిల్లల్లో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి సొసైటీ అకౌంటులో రూ.పది లక్షలు ఇవ్వాలని, మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మత్స్యకారులకు సొసైటీ, లైసెన్సులలో ప్రాతినిధ్యం కల్పించి, ప్రభుత్వ పథకాల అందే విధంగా చూడాలన్నారు. మృగశిర కార్తెను చేపల పండుగగా జరపాలని, మత్స్యకాలలోని వాడ బలిజలకు సర్వేలు చేసి వాడ బలిజ కుల సర్టిఫికెట్లు అందించాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5000 కోట్ల కేటాయించి ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గగ్గూరి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రాజేష్, పట్టణ అధ్యక్షులు గగ్గూరి సత్తన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి బోడెరి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజేష్, సంఘం నాయకులు గగ్గూరి రాజు, నాగుల రమేష్, బద్ది దేవేందర్, తిరుపతి, గుమ్మల శ్రీనివాస్, పాయిరాల రాములు, ఎస్ రవి పాల్గొన్నారు.

అడవిలో కార్చిచ్చును ఆర్పేసిన అటవీ సిబ్బంది



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సమీపంలో గల నీలగిరి ప్లాంటేషన్‌లో బుధవారం సాయంత్రం చెలరేగిన మంటలను అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఆర్పి వేశారు. గుర్తు తెలియని వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా అడవిలో మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో పక్కా సమాచారం మేరకు అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఫైర్ బ్లోయర్‌తో మంటలను పూర్తిగా ఆర్పి వేసినట్లు ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. అడవిలో మంటలను గుర్తించిన స్థానికులు అటవీ అభివృద్ధి సంస్థకు సకాలంలో సమాచారం అందించడంతో ప్లాంటేషన్ తగలబడకుండా నియంత్రించగలిగామని తెలిపారు. మందుబాబుల నిర్లక్ష్యం కారణంగా అడవిలో మంటలు చెలరేగినట్లు అభిప్రాయపడిన ఆయన స్థానికులు ఇచ్చిన సమాచారంతో స్పందించిన అటవీ అభివద్ధి సిబ్బందిని అభినందించారు

శుద్ధ నీటి ప్లాంటును ప్రారంభించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని తంతోలి గ్రామంలో బుధవారం బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంజూరు చేయబడిన శుద్ధినీటి ప్లాంట్‌ను మాజీ ఎంపీపీ సెవ్వ లక్ష్మీజగదీశ్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో కలుషిత నీటి ప్రభావంతో ఇప్పటికే చాలామంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. ఈ వ్యాధి బారినపడి కొందరు మరణించారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో బాలవికాస్ వారు ముందుకు వచ్చి ఆదుకోవడం అభినందించాల్సిన విషయమన్నారు. శుద్ధి చేసిన నీళ్లతో చాల ప్రయోజనాలు ఉన్నాయని ప్రాజెక్ట్ కోఆర్డనేటర్‌లు బాలమోహన్‌రెడ్డి, ప్రసూన్‌రెడ్డిలు ప్రజలకు వివరించారు. శుద్ధ నీటి ప్లాంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శాలువాతో సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ నరేందర్, కుమ్ర రాజు, మాజీ ఎంపీటీసీ వెంకటి, గ్రామస్తులు రాజేశ్వర్, రమేష్, మల్లేష్, ఆశారెడ్డి, లింగారెడ్డి, సాంబయ్య, వెంకన్న, స్వామి, పంచాయతీ సెక్రటరీ సాల్మాసుల్తానా పాల్గొన్నారు.



నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-జన్నారం

నాణ్యమైన విత్తనాలనే రైతులు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ త్రిసంధ్య సూచించారు. బుధవారం మండలంలోని ధర్మారం గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. వానాకాలం వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యమైన విత్తనాలనే రైతులు కొనుగోలు చేయాలన్నారు. అలాగే విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు బిల్లులను కూడా రైతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే తమకు సమాచారం అందించాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

ఏకరూప దుస్తుల తయారినీ వేగవంతం చేయాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవ తెలంగాణ-నిర్మల్

ఏకరూప దుస్తుల తయారినీ వేగవంతం చేయాలని నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం పట్టణంలోని మంజులాపూర్‌లో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు తయారు చేస్తున్న టైలరింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ అత్యంత నాణ్యవంతంగా చేయాలన్నారు. విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను సిద్ధం చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికిముందే విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు తయారైన, తయారు కావాల్సిన వాటి వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులు జూన్ 5లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులన్ని పారదర్శకంగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన సామాగ్రి, పూర్తి చేసిన పనులకు సంబంధించిన వివరాలను పకడ్బందీగా రిజిసస్టార్‌లలో నమోదు చేయాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం సోన్ మండలం న్యూ వెల్మల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించి, నిర్ధిత గడువులోగా పాఠశాల మరమ్మత్తు పనులు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేసి పాఠశాలకు పెయింటింగ్ పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమాలలో డీఈఓ రవీందర్ రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజు, మేప్మా పీడీ సుభాష్, పంచాయితీ రాజ్ ఈఈ శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రేపటితో ముగియనున్న జొన్నల కొనుగోలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రభుత్వం మార్క్‌ఫెడ్, పీఏసీఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్న జొన్నల కొనుగోలు ఈ నెల 31 వరకే కొనుగోలు చేస్తున్నట్టు ముఖ్యకార్య నిర్వహణాధికారి ధరమ్ తెలిపారు. రైతులు పై విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.